శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లాకు 15వ ఆర్థిక సంఘ నిధుల విడుదల

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 8 ప్రభాతవార్త** జిల్లాకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థికసంఘ నిధులు రూ. 13,11,78,792 రూపాయలు విడుదల అయినట్లు జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 718 గ్రామ పంచాయితీలకు జనాభా ప్రాతిపదికన, ఏరియా ప్రాతిపదికన ఈ నిధులను జమ చేయడం జరిగిందన్నారు. ఈ నిధులను పిల్లల రోగనిరోధకత, పిల్లలలో పోషకాహార లోపం నివారణకు, గ్రామపంచాయతీభవనాలు, కమ్యూనిటీహాల్స్, ఆరోగ్యఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పశువైద్యకేంద్రాల నిర్మాణం మరియు మరమ్మత్తులకు, డ్రైన్లు, రోడ్ల నిర్మాణం మరియు మరమ్మత్తులు, నిర్వహణకు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం మరియు మరమ్మత్తులకు ఎల్‌ఈడీ వీధిదీపాలు, సోరలైటింగ్ ఏర్పాటు మరియు మరమ్మత్తులకు, డిజిటల్ నెట్‌వర్క్ సేవలను అందించేందుకు, లైబ్రరీ, పిల్లల పార్కు, ప్లేగ్రౌండ్ తదితర వినోద సౌకర్యాల ఏర్పాటుకు, ప్రకృతి వైపరీత్యానికి సంబంధించిన రక్షణ చర్యలకు మొక్కల పెంపకానికి, విద్యుత్ బిల్లుల చెల్లింపుకు వినియోగించాల్సివుందన్నారు.

## నెల్లూరుకు నేడు బొప్పరాజు రాక



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 8 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్‌ఎస్‌ఏ) రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదివారం నెల్లూరుకు రానున్నారు. కలెక్టరేట్‌లోని ఏపిఆర్‌ఎస్‌ఏ జిల్లా కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఏపిఆర్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో త్వరలో గుంటూరులో జరిగే రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీల గురించి, జిల్లాల పునర్విభజన నేపథ్యంలో జిల్లా అసోసియేషన్‌లో ఏర్పడ్డ ఖాళీల భర్తీ గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# రాష్ట్ర రైతాంగాన్ని దారుణంగా మోసంచేస్తున్న జగన్‌ప్రభుత్వం



**నెల్లూరు అక్టోబర్ 8 ప్రభాతవార్త-హరనాథపురం** రాష్ట్రంలో పాడి కొనే విధానంలో ప్రభుత్వం, అధికారులు కుమ్మక్కయి రాష్ట్ర రైతాంగాని దారుణంగా మోసం చేస్తున్నారని, వారికి రావలసిన బకాలను చెల్లించకపోవడం ఘోరమయిన తప్పిదమని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. శనివారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్య వర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం మంజూరు చేసిన రూ.3740 వేల కోట్ల నిధులను అందిస్తే ఆ నిధులను పూర్తిగా దారిమళ్ళించి దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సర్పంచ్ నిధులను ప్రతి గ్రామానికి అందించాలని త్రాగునీరు, రోడ్లు, మౌళిక వసతుల కల్పనకు వాడాల్సిన కోట్ల రూపాయల నిధులను దారిమళ్ళించి గ్రామీణాభివృద్ధిని నిర్వీర్యం చేశారన్నారు. ఏవ్యవస్థపైనా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని విమర్శించారు. రాష్ట్ర రాజధాని విషయంలో తమ పార్టీ అమరావతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అభ్యర్ధులు పోటీ చేస్తారని, ఎన్నికల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పట్టబద్రుల అభ్యర్ధుల జాబితాను పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాకు పంపడం జరిగిందని తెలిపారు. నెల్లూరు, కర్నూలు, విశాఖపట్నం నియోజకవర్గాలకు సంబందించి అభ్యర్ధులను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈసమావేశంలో కిసాన్‌మోర్చా జాతీయ కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, పార్టీనెల్లూరు జిల్లా ఇంచార్జ్ రఘురామిరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, కాకు విజయలక్ష్మి, మెగరాల సురేష్, గడ్డం విజయకుమార్, గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**నెల్లూరురూరల్, అక్టోబరు7 ప్రభాతవార్త** పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకురూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మన పభుత్వం కార్యక్రమాన్ని శని వారం 25వడివిజన్ బుజబుజ నెల్లూరులో నిర్వహించారు. ప్రజలు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. పరిష్కారానికి హామి ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్రంలో కొనసాగుతోన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళల అండ ముఖ్య మంత్రికి పుష్కలంగా ఉందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు.రూరల్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామిఇచ్చారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జ్ బద్దెపూడి నరసింహగిరి, నాయకులు నరేష్,శేషు,రాము, హరినాయుడు తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసిల్దారు కార్యాలయంలో సర్వే రికార్డులు తనీఖీ చేసిన జెసి

**పొదలకూరు అక్టోబర్ 8 ప్రభాతవార్త** పట్టణంలోని స్దానిక తహసిల్దారు కార్యాలయంలో శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ భూ సర్వే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సర్వేని అత్యంత వేగంగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతు ప్రస్తుతం రెండోదశ భూ సర్వే జరుగుతుందని 15 వ తేది కల్లా పూర్తి చేసి 20 వ తేది పై నుండి పాసుబుక్‌లు హక్కుల పత్రాలు వంటివి నేరుగా హక్కుదారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు ప్రసాద్,ఆర్‌ఐ నవీన్,విఆర్‌ఒలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సిఐని సత్కరించిన బంగారు, కుదవ వ్యాపారస్తులు



**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త** కావలి నుంచి పామూరుకు బదిలీ అయిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్‌ను శనివారం కావలి సర్కిల్ కార్యాలయంలో కుదవ,బంగారు వ్యాపారస్తులు దుశ్సాలువా, పూలమాలతో సత్కరించి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లూరు రమేష్, కుదవ అసోసియేషన్ అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ,ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి ప్రసాదరావు,కుదవ సంఘం మాజీ అధ్యక్షులు చక్కా వెంకట సుబ్బారావు, బంగారు, కుదవ వ్యాపారస్తులు మహంకాళి శివకుమార్, నల్లూరి రాము, పొన్నూరు మల్లికార్జున, పేరూరి లక్ష్మినారాయణ, మొగళ్ళపల్లి రాజా, తటవర్తి కిషోర్, నల్లూరు కామేశ్వరరావు, మువ్వల మల్లికార్జున, గొల్ల సుధాకర్, పేటేటి స్వామి తదితరులు పాల్గొన్నారు. కుదవ, బంగారు వ్యాపారస్తులతో సిఐకి వున్న అనుబంధాన్ని వారు గుర్తు చేస్తూ కొనియాడారు.

# జిల్లావ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో తనిఖీలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 8 ప్రభాతవార్త** రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పంచాయితీ విస్తరణాధికారులు, పంచాయితీ అధికారులు క్షేత్రస్దాయిలో పంచాయితీ నిధుల దుర్వినియోగానికి సంబంధించి తనిఖీలు నిర్వహించాలని జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో సూచించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్దాయిలో తనిఖీలు సక్రమంగా నిర్వహించనందు వల్ల అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరుగుతున్నట్లు గమనించామన్న ఆమె వివిధ పన్నుల రూపంలో వసూలు కాబడ్డ మొత్తాలు భారీగా దుర్వినియోగం అయ్యాయన్నారు. ఇక ఇంటిపన్నులు అంచనా వేయడం లేదని..పన్నులు సక్రమంగా వసూలు చేయడం లేదని..అక్రమ-అనధికార లేఔట్లు వేయడం, భవనాలు-లేఔట్ రుసుములు సక్రమంగా వసూలు చేయడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేపధ్యంలో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతున్నందున ఆయా అధికారులు ఇచ్చిన షెడ్యూల్ మేరకు గ్రామ పంచాయితీలలో తనిఖీలు జరపాల్సివుందన్నారు. ఆయా తనిఖీలలో ఏదైనా గ్రామ పంచాయితీలలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయితే సంబందిత ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సివుందన్న డిపిఓ తనిఖీ అధికారులు తమ విధులు-బాధ్యతలు నిర్లక్ష్యం చేసినట్లయితే సదరు దుర్వినియోగం అయిన నిధులకు వారేబాధ్యత వహించాల్సివుంటుందన్నారు. జిల్లాలో పని చేస్తున్న డివిజనల్ పంచాయితీ అధికారులు తమ పరిధి లోని గ్రామ పంచాయితీలను జాబ్‌కార్డు మేరకు తనిఖీలు చేసి అందులో కనిపించిన లోపాలను నివేదిక రూపంలో జిల్లా పంచాయితీ కార్యాలయానికి అందజేయాలన్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్ధులుగా బాబురెడ్డి,వెంకటేశ్వరరెడ్డి



**నెల్లూరు,అక్టోబరు8 ప్రభాతవార్త-విద్య** తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి పిడిఎఫ్ అభ్యర్ధులుగా బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డిలను ఎంపిక చేయటం జరిగిందని ఎమ్మెల్సీ విఠపుబాల సుబ్రమణ్యం పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్దానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞానకేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్ధుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా చరిత్ర నుండి ఇప్పటికదానా తార్పు రాయలసీమలో పిడిఎఫ్ అభ్యర్ధులదే విజయమన్నారు. ఉపాద్యాయులు, విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన ఘనత తమదేనన్నారు. అనేక చర్చలు జరిపిన అనంతరం గత 3 దఫాలుగా ఎమెల్సీగా ఉన్నతాను ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయం తీసుకున్నామని నూతన తరానికి అవకావం ఇవ్వాలనే ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, మేదావుల సంఘాలు అన్నీ ఏకగ్రీవంగా పిడి ఎఫ్ అభ్యర్ధులను బలపరచటం అభినందనీయమన్నారు. పిడిఎఫ్ తరపున తూర్పు రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధిగామీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా పి.బాబురెడ్డిలు పోటీ చేయనున్నారని స్పష్టంచేశారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఇప్పటి వరకు విజయం తమదేనని, ప్రస్తుత ఎన్నికల్లో కూడా తమ అభ్యర్ధులు విజయం సాధించి తీరుతారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ బారిన పడిన చిన్నారిని కాపాడండి



**ఉదయగిరి అక్టోబర్ 8 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తిరుమాలాపురం గిరిజన కాలనీకి చెందిన ఎం ఉదయ్‌కుమార్ కుమార్తె డెంగ్యూ జ్వరం కారణంగా గత వారం రోజులుగా నెల్లూరులోని ఒ ప్రవేటు వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నారు.కాని వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల డాక్టర్ల సలహా మేరకు చెన్నైలోని కంచికామకోటి హాస్పటల్‌కి తీసుకొని వెళ్లడం జరిగింది.ప్రస్తుతం అత్యవసర ట్రీట్‌మెంట్ జరుగుతుంది.వైద్యకోసం రోజుకు లక్షపైన ఖర్చు అవుతుందని దాతలు స్పందించి పాప ప్రాణాలు కాపాడేందుకు ఆర్థిక సహాయం అందించాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు. ఎం.ఉదయ్‌కుమార్ ఫోన్‌పే నెంబర్ 81849 36928, అకౌంట్ నెంబర్ ఎస్‌బిఐ బ్యాంకు అకౌంట్ నెంబర్ 20339007865 ఐఎఫ్‌ఎస్‌సికోడ్ ఎస్‌బిఐ ఎన్00 11118 అని వారు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న డెంగ్యూ జ్వరాల వలన ప్రజలు భయబ్రాంతుకు లోనౌతున్నారు. తక్షణమే వైద్యసిబ్బంది ,సచివాలయ సిబ్బంది తగిన జాగ్రత్త చేసి జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నారు.

## నేడే ఓటుకు ఆదార్ తప్పని సరి

**వెంకటాచలం అక్టోబర్ 8 ప్రభాతవార్త** ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎలక్టోరల్ ఆఫిసర్ ఆంధ్రప్రదేశ్ వెలగపూడి మరియు,జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు ఆదేశాలు మేరకు ఓటర్లు నుండి ఆదార్ వివరాలు సుకరించి ఓటుకు ఆదార్ అనుసందదానించు విషయమై ప్రతి నెల2వ ఆదివారం స్పెషల్ క్యాపెయన్ నిర్వహించబడుతుందని వెంకటాచలం ఎన్నికల ఆదికారి విజయకూమర్ తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని బూత్ స్ధాయి అదికారులు నేడు ఓటుకు ఆదార్ అనుసందానమును తప్పని సరిగా నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నుందు ఉదయం 1ఏ గంటల నుంచి సాయంత్రం 5 గంటలు వరకు బూత్ లెవల్ అదికారులు అందుబాటులో ఉంటారని అందరు తప్పని సరిగా ఓటుకు ఆదార్ అనుసందానం చేయించుకోవాలన్నారు.

## మాలకొండ భక్తులందరికి సత్వరమే ఉచిత అన్నదానం




వలేటివారిపాలెం అక్టోబరు 8, ప్రభాతవార్తమాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి భక్తులుకు ప్రతి శనివారం వేల సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.భక్తులందరికి సత్వరమే శుచి శుభ్రత నాణ్యతాప్రమాణాలతో అన్నప్రసాదాన్ని గత కొంతకాలంగా అందిస్తున్నారు.అయితే భక్తుల సంఖ్యరోజురోజుకి అధికమవుతుండడంతో అన్నప్రసాదం తయారీలో స్టీమ్ బాయిలర్ కుకింగ్ పద్దతిని ప్రవేశపెట్టారు.ఇందుకవసరమైన రూ.6.65లక్షల విలువైన సామాగ్రిని జల్దంకి మండలం కర్కోలపాలెంకు చెందిన సిహెచ్ బాబూరావు ఆయన ధర్మపత్నిసుజాతలు సమకూర్చారు.ఈ సామాగ్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఆలయ ఈవో కె.బి శ్రీనివాసరావు ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమానికి స్దానిక ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఇందుకోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని దాత బాబూరావు దంపతులు,కందుకూరు మున్సిపల్ మాజీ చైర్మన్ దివి లింగయ్యానాయుడుశివజ్యోతి దంపతులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు సత్వరమే అన్నప్రసాదం అందించుటకు ఈ సామాగ్రి బాగా ఉపయోగపడుతుందన్నారు. ఇందుకు సహకరించిన దాతలు కృతజ్ఞతలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు, వలేటివారిపాలెం జెడ్పీటీసీ ఇంటూరి భారతి, వైసీపీ నేతలు ఇంటూరి హరిబాబు, పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి,యాళ్ల కిషోర్‌రెడ్డి,ఎన్ చంద్రమౌళి,కొంకామాధవరావు, సర్పంచ్‌లు డేగా వెంకటేశ్వర్లు,వింజం వెంకటేశ్వర్లు, ఆవుల మాధవరావు,పలువురు సేవకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలేజీలో " ఐడియా హాకతాన్" ఆరంభం



కొడవలూరు అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో మైక్రో, స్మాల్ అండ్ మీడియమ్ ఎంటర్ ప్రైజస్ ఎమ్.ఎస్.ఎమ్.ఇ స్థాపించిన ' ఇన్‌క్యుబేషన్ సెంటర్' స్టార్ట్ అప్ అంకుర సంస్థల స్థాపనకు కావల్సిన స్మార్ట్ బిజినెస్ ఐడియా హాకతాన్‌ను పోస్టర్ రిలీజ్ ద్వారా ప్రారంభించామనీ అంకుర ఐడియాలకు అంకురార్పణ శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీకి గుర్తింపుగా ఉన్న ఎమ్.ఎస్.ఎమ్.ఇ ఇన్‌క్యుబేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులను స్వయంప్రతిపత్తి స్టార్ట్ అప్స్‌లో భాగస్వాములను చేస్తామనీ కాలేజీ చైర్మన్ పెనుబల్లి బాబునాయుడు తెలిపారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో నందు శనివారం ప్రముఖ సంస్థ వెలూరు ఇన్స్‌టిట్యూట్, చెన్నైలోని రిసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అరుణ్ చేతుల మీదగా ఎమ్.ఎస్.ఎమ్.ఇ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్‌బాబు మాట్లాడుతూ ఎమ్.ఎస్.ఎమ్.ఇ ఇన్‌క్యుబేషన్ సెంటర్‌కు ప్రభుత్వ గ్రాంట్స్ తీసుకువచ్చే విధంగా ఐడియా హాకతాన్ 2.0ని నర్వహిస్తామని తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అరుణ మాట్లాడుతూ చెన్నై ఐ.ఐ.టిలో అయిన వేలూరు లేక చెన్నై వి.ఐ.టిలో అయినా నెల్లూరు శ్రీవెంకటేశ్వరలో అయినా విధ్యార్థుల యొక్క ఐడియాలు ఉత్పాదనశక్తి మీదా ఆధారపడి ఉంటాయని అన్నారు. కాబట్టీ ఉద్యోగాలు వెతుకోవడం కన్నా స్వయంప్రతిపత్తి అంకురాలు స్థాపించడం అవసరమవుతాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెన్సాన్స్ డాక్టర్ జ్యోతి చంద్రమౌళి, ఛీఫ్ స్టూడెంట్ మెంటర్ శ్రీ కృష్ణగల్లా మాట్టాడేరు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, విధ్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాలంకారంలో కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 8 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీకామాక్షితాయి అమ్మవారు ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి నవావరణ,ఖడ్గమాల, సహస్రనామార్చన, సాÂ్వమివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకలు నిర్వహించారు. సాయింత్రం కుంకుమార్చన, పల్లకీసేవలు నిర్వహించారు.భక్తులు పెద్దఎత్తున శ్రీవార్ల అన్నదాన ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమాలను దేవస్దానం చైర్మెన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

## జెవివి రాష్ట్ర స్థాయి తరగతులకు తోట వెంకటేశ్వర్లు




**కావలి రూరల్, అక్టోబరు 8 ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక తరగతులు శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. ఈ వైజ్ఞానిక తరగతులకు కావలి పట్టణ జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు.నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, సమాజంలోని మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశారు. సమాజంలో శాస్త్రీయ దృక్పదం ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావును కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## కారు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కావలి రూరల్, అక్టోబరు 8 ప్రభాతవార్త** కావలి రూర ల్ మండలం గౌరవరం జాతీయ రహదారిపై డాబా వద్ద గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు గౌరవరం డాబా వద్ద 60నుండి 65 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఒంగోలు నుండి నెల్లూరు వైపు అతివేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో వ్యక్తికి బలమైన గాయాలు తగలడంతో 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. డాక్టర్ పరీక్షించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ వ్యక్తి వివరాలు తెలిసిన వారు కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావుకు కానీ కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో గానీ తెలియజేయాలని కోరారు. రూరల్ ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోవూరు సీఐ దాడులు .. నాలుగు గ్రావెల్ టిప్పర్లు సీజ్



**కోవూరు,అక్టోబం8 ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి పత్రాలు లేకుండా కోవూరు జాతీయ రహదారిలో ప్రయాణిస్తున్న నాలుగు గ్రావెల్ టిప్పర్లను శనివారం తెల్లవారుజామున పరిశీలించారు. వాటిని స్టేషన్‌కు తరలించారు.

## సీఆర్‌పీలు ప్రత్యేక దృష్టి సారించాలి



కోవూరు,అక్టోబర్8 ప్రభాతవార్త : బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారందరిని సోమవారం లోగా పాఠశాలలో చేర్పించేలా సీఆర్‌పీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఈ వయస్సులో పనులకు పంపకుండా తప్పనిసరిగా పాఠశాలల్కుఉ పంపించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో గతంతో పోలిస్తే పూర్తిస్థాయిలో మెరుగైన మౌలిక వసతులు, విద్యాపరమైన వస్తువులు , బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా అందజేస్తున్నారని, తల్లిదండ్రులు వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోండి



**నెల్లూరు టౌన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** జాతీయ సామాజిక కార్యకర్త దళిత ప్రజా సంఘం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ డెవలప్‌వమెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య ఎంఎఎలల్‌బి నెల్లూరు నగరం రామలింగాపురంలోని తమ కార్యాలయం నందు మీడియా సమావేశంలో జరగబోయే శాసన మండలి గ్రాడ్యుయేట్ ఎన్నికలలో తూర్పు రాయలసీమ పరిధిలో ఉన్న ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాలలో ఉన్న ఓటర్లు అనగా 2019 అక్టోబరు 31 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు విధిగా నవంబరు 7వ తేదీ నాటికి ఆర్డీవో కార్యాలయం నందు, ఎమ్మార్వో కార్యాలయం నందు, డబ్ల్యూ డబ్ల్యూ డాట్ సీఈవో డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో తమ సర్టిఫికేట్లతో నమోదు చేసుకుని రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలరని ప్రార్థిస్తున్నాను. ముఖ్య గమనిక గతంలో ఉన్న ఓటర్ లిస్ట్ మొత్తం రద్దు చేయడం జరిగింది కావున ప్రతి గ్రాడ్యుయేట్ కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలి.

## బహుజనులను పాలకులను చేయడమే బీఎస్పీ లక్ష్యం



**నెల్లూరు టౌన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** బహుజనులను పాలకులను చేయడమే బీఎస్పీ లక్ష్యమని బిఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బి.శ్రీరామ్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ 16వ వర్ధంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో రూరల్‌లోని గ్రామాల్లో బహుజన రాజకీయ చైతన్య యాత్ర పేరులో శనివారం స్కూటర్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ సత్తా చూపించడానికి క్యాడర్‌ను ఇప్పటి నుంచే సమాయత్తం చేస్తున్నామని, దీనికి సంబంధించి రూరల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, నెల్లూరు నగర కార్పొరేషన్‌లోని 26 డివిజనుల్లో పార్టీ బూతు స్థాయి వరకు నిర్మాణం చేపట్టడానికి నిరంతర కార్యక్రమాలతో పాటు ప్రజలను చైతన్యపరుస్తూ వారికి రాజకీయ చైతన్యం కల్పిస్తామన్నారు. అలాగే ఈ ర్యాలీ మొదటి రోజు కోడూరుపాడు, నారాయణరెడ్డిపేట, నవలాకుల గార్డెన్, ఇరగాలమ్మ గుడి, కొమ్మలపూడి, పొట్టేపాళెం, ములుమూడి మీదుగా సాగింది. బిఎస్పీ రూరల్ నాయకులు ఎంబేటి శ్రీనివాసులు, ఇండ్ల శివయ్య, తాటిపర్తి పెంచలప్రసాద్, కోలకట్ల జయరావు, ఎంబేటి వినయ్, మలపాటి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సిఐని సత్కరించిన వైసిపి నేతలు




**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** పామూరుకు బదిలీ అయిన కావలి వన్‌టౌన్ సిఐ కె.శ్రీనివాసరావు గౌడ్‌ను సర్కిల్ కార్యాలయంలో శనివారం వైసిపి నేతలు ఘనంగా సత్కరించారు. వైసిపి నేతలు, వ్యాపారస్తులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, బొగ్గవరపు వెంకటేశ్వరరావు(బివి)లు సిఐని దుశ్శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సిఐ శ్రీనివాసరావు గౌడ్ గొప్పతనాన్ని, పనితీరును కొనియాడారు.

## సుధాకరరెడ్డి మృతికి విపిఆర్ సంతాపం

**నెల్లూరురూరల్, అక్టోబరు8 ప్రభాతవార్త:** పారిశ్రామికవేత్త మాగుంట సుధాకరరెడ్డి మృతికి రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వ్యాపార వేత్త, సినీ నిర్మాతగా ఎదిగిన సుధాకరరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## గెలుపే ధ్యేయంగా రానున్న ఎన్నికలలో పనిచేయాలి




**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించేలా టిడిపి నేతలు పనిచేయాలని కావలికి చెందిన తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర పార్టీ ట్రైనర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా రేపల్లెలో ఎమ్మెల్యే సత్యప్రసాద్ అధ్యక్షతన శనివారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాకరంగా చేపట్టిన రియల్ టైమ్ స్ట్రాటజీ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. బాపట్ల జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు ఆమె ట్రైనర్‌గా నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె మాట్లాడారు. రియల్ టైమ్ స్ట్రాటజీపై ఆమె తనదైన శైలిలో అవగాహన కల్పించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్‌బాబు, ఐటిడిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మానం శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ నేతలు, రాష్ట్ర అనుబంధ సంస్థల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గ్రామ, వార్డు శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు. వారికి శిక్షణ ఇచ్చారు.

## టిడిపి నేతలకు పరామర్శ

**కందుకూరు,అక్టోబర్8,ప్రభాతవార్త** మాజీ శాసనసభ్యుడు డాక్టర్ దివి శివరాం శనివారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి టిడిపి నేతలనుపరామర్శించారు.వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబసభ్యులను శివరాం వెళ్లి పరామర్శించడం జరిగింది.కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెంకు చెందిన రావూరి వెంకటేశ్వర్లు సతీమణి ఇటీవలె మృతి చెందారు.విషయం తెలుసుకున్న శివరాం ఆయన ఇంటికి వెళ్లి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.గుడ్లూరుమండలం పరకొండపాడుకు చెందిన టిడిపి సీనియర్‌నేత రావుల ఆదిశేషయ్యను కూడా పరామర్శించారు.శివరాంవెంట ఆయన సతీమణి టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య,పలువురు తెలుగుదేశం నేతలు ఉన్నారు.

## స్కూలు స్వీపర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు



**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలో పనిచేస్తున్న స్కూలు స్వీపర్ల సమస్యల్ని ఇప్పటికైనా వెంటనే పరిష్కరించకపోతే దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని మహిళా నేతలు హెచ్చరికలు చేశారు. కావలి సిఐటియు కార్యాలయంలో యం.కామాక్షి అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఈ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, నూతన కమిటీ అధ్యక్షురాలు ఎ.ఆదిలక్ష్మి, కార్యదర్శి కె.పద్మ, కమిటీ సభ్యులు యం.శోభ, వి.తిరుపతమ్మ, సి.హెచ్.లక్ష్మి, షేక్ సైదమ్మ, యం.కామాక్షి, సిఐటియు నాయకులు ఎస్.కె.బాబు, సిపియం పట్టణ కమిటీ సభ్యులు యర్రంశెట్టి కృష్ణమోహన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణ ప్రభుత్వ పాఠశాలలో 25,30 సంవత్సరాలుగా స్కూలు స్వీపర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. నిరుపేదలైన ఈ మహిళలకు జీతం అంచలంచెలుగా పెరిగి ఇప్పుడు నాలుగు వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. తక్కువ జీతాలతో పనిచేస్తున్న వీరికి ప్రతి నెల జీతం ఇవ్వడం లేదన్నారు. ఈ నాలుగు వేలు జీతంతో కుటుంబాలు గడవడం లేదన్నారు. స్కూలు స్వీపర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆపదలో ఆర్థిక సహాయం



**విడవలూరు అక్టోబర్ 8 ప్రభాతవార్త:** విడవలూరు మండలం వావిళ్ల గ్రామం గిరిజన కాలనీలో నివశిస్తున్న కత్తి కోటేశ్వరమ్మ కుమారుడు కత్తి కోటయ్య అనారోగ్యంతో ఈనెల 5 వ తేది మృతి చెందాడు. ఆయన తల్లికి ప్రభుత్వం 10 వేల రూపాయాలు భీమా నగదు వైఎస్ఆర్‌సిపి నాయకులు తాత ప్రభాకర్ ద్వారా అందజేశారు. ఈకార య్రక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయ్ఎ వాలింటర్ గందళ్లకుమార్ పాల్గొన్నారు.

## మార్కింగ్ సక్రమంగా ఇవ్వలేదంటు బిజెపి,టిడిపి ఆందోళనసెంట్రల్ లైటింగ్ వల్ల మరింత ట్రాపిక్‌సమస్యలు



**బుచ్చి అక్టోబర్ 8 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని చెన్నూరురోడ్డు ఆక్రమణలు తొలగింపు కార్యక్రమంలో భాగంగా మార్కింగ్ స క్రమంగా ఇవ్వలేదని బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు,నగర అద్యక్షులు రామిశెట్టి మోహన్,టిడిపి నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,ఎంవి శేషయ్య, తాళ్లనరసింహస్వామి,దుగ్గిశెట్టి హరినాద్ ఆరోపించారు.ఈ సందర్భంగా జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు వైకాపా నాయకులు,నగరపాలక పంచాయితీ వారు ఇష్టాను సారంగా చెన్నూరురోడ్డు అక్రమణలు తొలగిస్తున్నారని వారు ఆరోపించారు. అభివృద్ధిపేరుతో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.బిజెపి అభివృద్ధికి అవరోదం కాదని కాసా స్పష్టం చేశారు.ప్రవేటు సర్వేలు ఇష్టానుసారంగా చేయించారని వారు విమర్శించారు.అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతు గత నెల 20 వ తేది నోటీస్ మీద తేది వేసి 3 వ తేది నోటీసు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు.అఖిలపక్ష సమావేశం కూడా ఏర్పాటు చేయకుండా ఇలా అక్రమంగా వ్యవహారించడం అన్యాయమని వారు విమర్శించారు.చెన్నూరురోడ్డులు సెంట్రల్ లైటింగ్ వల్ల తీవ్ర ఇబ్బంది జరుగుతుందని ,సెంట్రల్ లైటింగ్ వల్ల మరింత ట్రాపిక్ ఇబ్బందులు పెరుగుతాయని వారు స్పష్టం చేశారు.రోడ్డు విస్తరణ చేసేందుకు,డ్రైన్ నిర్మాణాం చేసేందుకు తాము వ్యతిరేఖం కాదని ఇది చేసినా న్యాయంగా చేయాలని వారు హితవు పలికారు.

## సౌకర్యాల అమలు పరిశీలన పర్యవేక్షణ



**వలేటివారిపాలెం అక్టోబరు 8, ప్రభాతవార్త** మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శనివారం కందుకూరు శాసనసభ్యులుఎం.మహీధర్‌రెడ్డితోపాటు 10వేలమందికి పైగా భక్తులు సందర్శించారు.తద్వారా స్వామివారికి వివిధ పద్దుల కింద రూ.10,90,290ల మేర ఆదాయం సమకూరింది. భక్తులకు స్వామివారి దర్శనం, తలనీలాలు సమర్పణ, ఉచిత అన్నదాన కార్యక్రమం,షాపులు నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత తదితర కార్యక్రమాలను ఎమ్మెల్యే నిశితంగా పరిశీలించారు. పర్యవేక్షించారు.లోపాలపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఉదయం 9గం॥లకు ఆయన ఆలయ ప్రాంగణం చేరారు. తలనీలాల భవనంలోకి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది నిర్వాకంను తప్పు పట్టారు.తదుపరి సుమారు రూ.6,65,500లతో వంటశాలలో అమర్చిన స్టీమ్ బాయిలర్ కుకింగ్ సిస్టమ్‌ను దాతబాబూరావుతో కలిసి ప్రారంభించారు.తదుపరి స్వామివారి దర్శన క్యూలో భక్తుల ఇక్కట్లును పరిశీలించారు.వికలాంగులకు, వయో:వృద్దులకు ఆయన దర్శన ఏర్పాటులో చేయూత అందించారు.అనేక మంది భక్తులు ఎమ్మెల్యేని పరామర్శిస్తూ ఆయన సేవలను కొనియాడారు.వయస్సు మళ్లిన భక్తుల ఆశీస్సులు అందచేశారు.సుమారు 3గంటలపాటు ఆలయ సిబ్బంది, ఎస్సై సుదర్శన్‌తో కలిసి త్వరితగతిన దర్శనం అందించెందుకు కృషిచేశారు. షాపుల వద్దకు వెళ్లి నిర్వహకులు తీరుతెన్నులను పరిశీలించారు.షాపులుకు కేటాయించిన స్థలం విషయంలో గీత దాటొద్దన్నారు. తదుపరి కళ్యాణమండపంకు వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు.రోళ్లపాడుకు చెందిన వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. తదుపరి అన్నదాన కార్యక్రమంను పరిశీలించారు. సేవకులును అప్రమత్త చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.ఒకే సారి సుమారు 300మందికిపైగా కూర్చొని టేబుల్‌బోజనం చేశారు. ఈ విధంగా 26బంతులులో సుమారు 8వేల మందికి పైగా భక్తులు త్వరతిగతిన భోంచేసివెళ్లారు.ఆలయ ప్రాంగణలో మద్యం సేవించిన ఓ వ్యక్తిని మందలించారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో అసాంఘిక కార్యక్రమాలకు తావులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో కె.బిశ్రీనవాసరావు,ఎస్సై సుదర్శన్, సిబ్బంది నారాయణ, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యుద్ఘాతంతో లైన్‌మెన్ మృతి



**మర్రిపాడు,అక్టోబర్8,ప్రభాతవార్త:** మండల పరిది లోని రాంపల్లి గ్రామం గిరిజన కుటుంబానికి చెందిన వెంకటేష్ పొంగూరు సచివాలయంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం పొంగూరు ఎస్సీ కాలనీలో కరెంట్ లేదని ఆకాలనీవాసులు చెప్పడంతో లైన్‌మెన్ వెంకటేష్ రామానాయుడుపొలం వద్ద జంపర్ తెగిపోయిందని గమనించి కేతిగుంట సబ్‌స్టేషన్‌లో ఎల్‌సి తీసుకొని స్థంభంపైకి ఎక్కి జంపర్ బిగిస్తుండగా కరెంట్ ఎలా వచ్చిందో కానీ వెంకటేష్ స్థంభంపైనే షాక్‌కు గురై మృతిచెందాడు.

## కృష్ణాపురంలో ఇంటిలిజెన్సీ దాడులు

**మర్రిపాడు,అక్టోబర్8,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం కృష్ణాపురంలో శనివారం ఇంటిలిజెన్సీ బృందం , ఉదయగిరి సెబ్ అధికారులు ఆకస్మికదాడులు నిర్వహించారు. అందిన సమాచారం మేరకు వారు నిర్వహించిన దాడుల్లో గ్రామంలోని బిసికాలనీలో పి.వెంకటేశ్వర్లుకు చెందిన ఇంట్లో అక్రమ మద్యం , నిషేదిత గుట్కాలను గుర్తించారు. 25బ్రాందీ, 35విస్కీ బాటిల్స్‌ను , 22,312గుట్కా ప్యాకెట్‌లను వారు స్వాధీనం చేసుకున్నారు. వెంకటేశ్వర్లును అరెస్ట్ చేశామని , కోర్టులో హాజరుపరుస్తామని ఉదయగిరి సెబ్ అధికారులు పేర్కొన్నారు. ఎక్సైజ్‌చట్టం ప్రకారం కేసులు నమోదు చేశామని వారు పేర్కొన్నారు.

## గుళికులు తీని యువకుడు మృతి



**వెంకటాచలం అక్టోబర్ 8 ప్రభాతవార్త** గుళికులు తీని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిది లోని కుంకుమపూడి శనివారం చోటుచేసుకుం ది.పోలీసులు కదనమేరకు వివరాలు కుంకుమపూడి గిరిజన కాలనీకి చెందిన పత్రా సురేష్ (28) మోటర్ బైక్ రిపేరు చేయించుకోవాలని తల్లి వద్ద తీసుకున్నాడు కానీ బైక్ రిపేరు చేయకబోగా రెండు రోజులు మద్యం సే వించాడు.దీంతో భార్యమందలించడంతో మన స్ధాపనాకి గురై సురేష్ గుళికులు తీసుకున్నాడు.దీంతో కు టుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వా సుపత్రికి తరలించగా చికిత్స పోందుతూ శనివారం మృతి చెందినాడు దీంతో వెంకటాచలం సిఐ గంగాదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## గిరిజన విద్యార్ధులకు దుస్తులు పంపిణి



**వెంకటాచలం అక్టోబర్ 8 ప్రభాతవార్త** మండల పరిదిలోని ఈదగాలి శ్రీకాంత్ కాలనీ గిరిజన విద్యార్ధులకు సింహపురి వైద్య సేవా సమితి హస్పటిల్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార కేంద్రాలకు జేపి జైన్ సహకారంతో 60 మంది విద్యార్ధులకు దుస్తులను అందజేశారు. పుస్తకాలు పలకలు,ప్యాడ్స్ పంపిణి చేశా రు.ఈ సందర్బంగా విద్యార్ధులు అబినయ,గేయాలు,సంస్కృతి శ్లోకాలు పద్యాలు, ఆలపిం చా రు.ఈకార్యక్రములో ప్రాజెక్టు ఇన్‌చార్జ్,సుబ్బరావు,రామలయ దర్మకర్త మండలి సభ్యులు పెంచలయ్య,కండే ప్రసాద్,జయభారత్ హస్పటిల్ మేజేజర్ గురుప్రసాద్,తదితరులు పాల్గోన్నారు.

## ఆక్రమణకు గురైన గ్రామ పంచాయతీ స్థలం



**ఉలవపాడు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు గ్రా మ పంచాయతీ పరిధిలోని హై స్కూల్ నందు ఆక్రమణకు గురైన గ్రామ పం చాయతీ రోడ్డు స్థలం అధికారులు వెళ్ళి నిర్మాణం చేపట్టకూడదని అది గ్రామ పంచాయతీ స్థలమని చెప్పినా కూడా లెక్కచేయకుండా నిర్మాణం చేపడు తు న్న ఇంటి యజమాని ఉలవపాడు హై స్కూల్ సంఘం నందు గతంలో ఇంది రాగాంధీ హయాంలో నిరుపేదలైన యానాదులకు ఇం టి నివేశన స్థలాలు ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో భాగంగా రోడ్డు నిర్మాణం కొరకు హైస్కూల్ సంఘంలోనే నాలుగో బజార్లో రోడ్డు నిర్మాణం కొరకు విడిచిపెట్టిన గ్రామ పంచాయతీ స్థలాన్ని అక్కడ స్థాని కంగా ఉంటున్న ఇంటి యజమాని పాలకీర్తి బుజ్జి, పాలకీర్తి ఏడుకొండలు అనే వారు గ్రామ పంచాయతీ రోడ్డు స్థలాన్ని సైతం ఆక్రమించుకుని నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు గ్రామ పంచాయతీ వారికి సమాచారం అందించడంతో ఉలవపాడు గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది అక్కడకు చేరుకుని ఆక్రమణకు గురైన గ్రామ పంచాయతీ స్థలాన్ని కొలతలు వేసి 6 మీటర్లు వెడల్పు 16మీటర్లు పొడవు గ్రామ పంచాయతీకి చెందిన స్థలం ఉందని అంత వరకు విడిచిపెట్టి మిగతా మీ సొంత స్థలంలో నిర్మాణం చేపట్టాలని అధికారులు చెప్పినా కూడా అధికారులు మాట కూడా లెక్కచేయకుండా స్థానిక ఇంటి యజమాని రాత్రికి రాత్రి నిర్మాణం చేపట్టారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక పాలకీర్తి బుజ్జి, పాలకీర్తి ఏడుకొండలు మొదలగు వారి ఇంటి యజమానులపై చర్యలు తీసుకుని ఆక్రమణలు తొలగించి గ్రామ పంచాయతీ వారు స్వాధీనం చేసుకుని రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు తెలిపారు. ఈ ఆక్రమణపై స్థానిక ఎంపీడీఓ ఎల్.చెంచమ్మ, పంచాయతీ కార్యదర్శి బి.విజయమ్మను వివరణ కోరగా స్థానిక తహశీల్దార్‌కు సమాచారం తెలియపరిచామని, వెంటనే ఇంటి యజమానికి నోటీసులు జారీ చేసి ఆక్రమణలు తొలగిస్తామని వారు తెలిపారు.

## కొండబిట్రగుంటలో రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ



**బిట్రగుంట, అక్టోబరు 8 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రికార్డు స్థాయిలో వేలాది మంది భక్తులు శ్రీ స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. కొవిడ్ అనంతరం గత రెండు సంవత్సరాల తర్వాత శనివారం రోజు ఇంత పెద్దఎత్తున భక్తుల రద్దీ కనపడటం రికార్డు అని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. వరుస సెలవులు రావడంతో పాటు దసరా సెలవులు కూడా పాఠశాలలకు ముగియడంతో జిల్లాలోని నలుమూలల నుంచి వారి కుటుంబ సభ్యులతో ఈ క్షేత్ర దర్శనానికి వచ్చారు. భక్తులకు అన్నదాన సౌకర్యాలు దాతల సహకారంతో దేవస్థానం కల్పించింది. అనంతరం ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలు కూడా నిర్వహించారు.

## పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి



**కోవూరు,అక్టోబం8 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడును విజయవాడలోని ఆయన స్వగృ హంలో శనివారం మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తన కుమారుడు పోలంరెడ్డి దినేష్‌రెడ్డితో ఆయనను కలిసి శాలువా, బొకేతో సత్కరించారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలనే ఆలోచనతోనే యువతకు అవకాశం కల్పిస్తున్నామని, దానిని సద్వినియోగం చేసుకుని నిరంతరం కృషి చేయాలని ఆశీర్వదించారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డిచే మసీదు నిర్మాణానికి శంకుస్థాపన హర్షదాయకం



**నెల్లూరు టౌన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా ప్రాంగణంలో రూ.7.5 కోట్ల వ్యయంతో మసీదు నిర్మాణానికి మిలాద్ ఉల్ నబీ సందర్భంగా ఆదివారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేయడం ఎంతో హర్షదాయకమని ఇండియన్ నేషనల్ లీగ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్‌సమీహుస్సేన్ పేర్కొన్నారు.స్థానిక ఐఎన్‌ఎల్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కులమతాలకతీతంగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. తమ సమస్యలు, తమ ప్రాంత సమస్యలు పరిష్కారం చేయమని బాధితులు, లబ్ధిదారులు నాయకుల వద్దకు వెళతారని, అయితే సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం ఆయా ప్రాంతాల అభివృద్ధికై ప్రజల వద్దకు వెతుక్కుంటూ వెళ్లే నైజం ఉన్న నేత ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అని అన్నారు. ఈ ఏడాది జరిగిన రొట్టెల పండుగ సందర్భంగా ఈద్గా ప్రాంగణంలో ముస్లింల సౌలభ్యం కోసం నమాజులు చేసుకునేందుకు మసీదు నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించి అందులో 50 శాతం అనగా రూ.7.5 కోట్లు మసీదు నిర్మాణానికి ఖర్చు చేయడం ప్రత్యేకమని సమీ హుస్సేన్ పేర్కొన్నారు. ఏ రాజకీయ నాయకులైన పార్టీలకు, కులమతాలకతీతంగా ప్రాంతాలను అభివృద్ధి చేసే నాయకుడు ఎవరున్నా అలాంటి వారిని ప్రశంసించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటీవల హిందు సోదరుల విజ్ఞప్తి మేరకు వినాయక ఘాట్, క్రైస్తవ సోదరుల కోరిక మేరకు సమాధుల తోట, కమ్యూనిటీ హాలు నిర్మాణం, ఇప్పుడు ముస్లిం సోదరుల విన్నపం మేరకు ఈద్గా ప్రాంగణం అభివృద్ధి, షాహీ మసీదు నిర్మాణ పనులకు శంకుస్థాపన ఇలా మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఈద్గా ప్రాంగణంలో జరిగే షాహీ మసీదు నిర్మాణ పనులకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు



**నెల్లూరు టౌన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి వారి ఉత్తర్వుల మేరకు, నెల్లూరులోని ఆంధ్రప్రదేశ్ గురుకుల (మైనారిటీ -బాలుర) పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను 5, 6, 7 8 తరగతులలో మిగిలిన సీట్ల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీమతి టి.కామేశ్వరి తెలిపారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులో ఆమె మాట్లాడుతూ 5, 6,7,8 తరగతులలో ప్రవేశానికి ముస్లీం మైనారిటీ, దూదేకుల, క్రిస్టియన్, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తులు 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోగా ఎవరు ముందుగా వచ్చి దరఖాస్తులు ఇస్తారో వారికి ఇవ్వబడునని తెలిపారు. పూర్తి సమాచారం కోసం 9701889873 చరవాణి ద్వారా సంప్రదించాలని కోరారు.

## కృత్రిమ కాళ్ళు, చేతులు ఏర్పాటు


**నెల్లూరు అక్టోబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** జూలైలో దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్ళు, చేతులు అమర్చేందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జైపూర్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 400 మంది వద్ద కొలతలు తీసుకున్న విషయం విధితమే. అందులో గత సెప్టెంబర్ నెలలో 200మందికి జైపూరు సంస్థ వారు కృత్రిమ కాళ్ళు, చేతులను అమర్చడం జరిగింది. రెండో విడతగా శనివారం నాడు మిగిలిన 200 మందిలో 100 మందికి అవయవ ఏర్పాటు చేశారు. మిగతా 100 మందికి ఆదివారం ఏర్పాటు చేయనున్నట్లు రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి.రాజేంద్రప్రసాద్, యడవల్లి.సురేష్, కన్వీనర్లు శ్రీశ్రీనివాస రవికుమార్, అల్లం.ఉదయ్‌శంకర్, సురేష్‌బాబు, స్టేట్ కోఆర్డినేటర్ జివి.రవికుమార్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సెబ్ అధికారుల దాడులు - 4 టిప్పర్లు సీజ్



**కోవూరు,అక్టోబం8 ప్రభాతవార్త :** కోవూరులోని ముదివర్తి పెన్నానది రీచ్ నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి సమాచారం లేకుండా అక్రమంగా తరలిస్తున్న నాలుగు మట్టి టిప్పర్లను శనివారం తెల్లవారుజామున కోవూరు ఎస్ఈబీ ఎస్సైలు శ్రీధర్, శ్రీనివాసులు బృందంగా ఏర్పడి ఈ నాలుగు టిప్పర్లను సీజ్ చేసి సెబ్ కార్యాలయానికి తరలించారు.

## అంకమ్మతల్లి ఆలయానికి విరాళం



కందుకూరు,అక్టోబర్8,ప్రభాతవార్త|గ్రామదేవత,ఆదిపరాశక్తి,కోరిక కోర్కెలు నెరవేర్చే కందుకూరు ఇలవేల్పు అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులుప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి.వేలాదిమంది భక్తులు ఇచ్చిన విరాళాలతో ఈ పనులు నిర్వహిస్తున్నారు.స్వయానా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆలయ పనులను పర్యవేక్షిస్తున్నారు.శరవేగంగా సాగేందుకు ఆయనవంతు సహకారం అందిస్తున్నారు.ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు చేయించడంలో కూడా విజయం సాధించారు.దీంతో పనులు వేగవంతంగా సాగుతున్నాయి.శనివారం కందుకూరు పట్టణానికి చెందిన పలువురు అభివృద్ధి కమిటీ సభ్యులకు మరోసారి విరాళం అందించారు.బెల్లం ఆంజనేయులు,జయమ్మ కుమారుడు వాసుదేవరావు వారి కుటుంబసభ్యులు 25,672రూ అందించడం జరిగింది.మరో 5,116లను అమ్మవారి పాదాల చెంతఉంచే సువర్ణ యంత్రానికి కానుకగా సమర్పించారు.వారికి కమిటీ సభ్యులు వెంకటరెడ్డి,మాదాల మాల్యాద్రి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణాభివృద్ధే లక్ష్యం: గిరిధర్‌రెడ్డి



**నెల్లూరురూరల్, అక్టోబరు8 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యమని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆమంచర్ల గ్రామంలో రూ.40లక్షల అంచనాలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంపిపి బూడిద విజయకుమార్‌తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రారంభించిన ప్రతి పనినీ పూర్తిచేశే లక్ష్యంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి పనిచేస్తున్నారన్నారు. సంక్షేమం అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, నిరంతరం ప్రజల్లో ముందుకు సాగుతోన్న ఎమ్మెల్యే కోటంరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. నరసింహకొండ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, నాయకులు వెంకయ్యనాయుడు, వేణుగోపాల్‌నాయుడు, వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శైలేంద్రకుమార్ తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కనుపర్తిపాడులో:** కనుపర్తిపాడు ఎస్టీ కాలనిలోని పలు ప్రాంతాలను శనివారం వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలసి మేయర్ పోట్లూరు స్రవంతి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక రహదారులు, కాలువలు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. కార్పోరేటర్ శాంతి, అరవ శ్రీను, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెబి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**కావలి రూరల్, అక్టోబరు 8 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల 1990-93 మేద్స్ గ్రూప్ విద్యార్థుల ఆత్మీక కలయిక సమావేశం శనివారం కళాశాలలో జరిగింది. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయ పలుకరించుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏమి చేస్తున్నారు, కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలసుకున్నారు. గురువుల వద్ద క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. చదువు నేర్పిన గురువులకు ఎంతో భక్తితో శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేసి గౌరవించారు. 30 సంవత్సరాల తర్వాత అందరిని కలుసుకోవడం ఆనందంగా వుందని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన మిత్రులు చంద్ర, మధు, గుప్తా. వాకా శ్రీనివాసులురెడ్డి, పాదర్తి నాగరాజు, శ్రీహరి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుని కలిసిన నేతలు



**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజును కావలి ముసునూరు టోల్‌గేటు వద్ద శనివారం బిజెపి నేతలు కలిసి దుశ్శాలువతో సత్కరించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఆయనను కలిసి సత్కరించారు. విజయవాడ నుంచి నెల్లూరుకు వెళ్తున్న ఆయనను కలిసి సత్కరించి ముచ్చటించారు.

## రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన గోదావరి అర్బన్ బ్యాంక్




**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి పట్టణ విష్ణాలయం వీధిలో వున్న గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కావలి రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ బ్యాంక్ మేనేజర్ సాయేందర్, జలదంకి రెడ్‌క్రాస్ చైర్మన్ వద్దే శ్రీనాథ్‌రెడ్డి, బ్యాంక్ సిబ్బంది సురేంద్ర, అలేఖ్య, వెంకట్రావు, శివ, వెంకటేశ్వర్లు, కావలి రెడ్‌క్రాస్ సిబ్బంది డి.పద్మ, రాజశేఖర్, రక్తదాతలు పాల్గొన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## తిక్కన ప్రాంగణంలో నేడు వాల్మీకిజయంతి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 8 ప్రభాతవార్త** మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్రపండుగా ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో ఆదివారం జిల్లాస్థాయిలో వాల్మీకి జయంతి వేడుకలు కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో జరుగనున్నాయి. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు ఈ వేడుకలు జరుగనున్నాయి.

## కందుకూరు సబ్‌కలెక్టర్‌గా సేతు మాదవన్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 08 ప్రభాతవార్త** జిల్లాలోని కందుకూరు రెవెన్యూ డివిజన్ సబ్‌కలెక్టర్‌గా సేతు మాదవన్ నియమతులయ్యారు. 2020 బ్యాచ్‌కు చెందిన పదిమంది ఐఏఎస్ అధికారులను రెండవదశ శిక్షణలో భాగంగా రాష్ట్రంలోని పది రెవెన్యూ డివిజన్లకు సబ్‌కలెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా సేతు మాదవన్ కందుకూరు సబ్‌కలెక్టర్‌గా, శోభిత పూర్వపు నెల్లూరుజిల్లా ప్రస్తుత తిరుపతిజిల్లాలోని గూడూరు సబ్‌కలెక్టర్‌గా నియమితులయ్యారు.

## విశేష అలంకరణలో వెంకటేశ్వరస్వామి



**వింజమూరు,అక్టోబర్8,ప్రభాతవార్త:** వింజమూరులోని తిరుమలా నగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రతక్షదైవం శ్రీవెంక టేశ్వరస్వామి వారికి శనివారం ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శరన్నవరాత్రుల వేడుకల్లో స్వామివారి ఆల యంలో నవరాత్రులు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వ హించడంతోపాటు చివరి రోజు శ్రీనివాసకళ్యాణం నిర్వ హిం చారు. ఉత్సవాలు వైభంగా ముగిసిన నేపథ్యంలో శనివారం ఆలయధర్మకర్తలమండలి సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించారు.శరన్నవరాత్రి ఉత్సవాలకు వింజమూరు మం డలంనుండే కాకుండా కలిగిరి, దుత్తలూరు, కొండాపురం మండలాల నుండి భక్తులు హాజరై స్వామివారి ఉత్సవాలను తిలకించారని ఆలయధర్మకర్త కాసా రాఘవరెడ్డి, సభ్యులు కాసా రఘునాథరెడ్డి, కాసా రవీ ంద్రరెడ్డిలు పేర్కొన్నారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



**నెల్లూరు అక్టోబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో ఏలాగైనా గెలవాలనే ఆలోచనతో ఉన్న వైసీపీ, స్థానిక నాయకులతో కలిసి వార్డు వాలంటీర్లుతో ఇంటింటి ప్రచారం ప్రారంభించారని వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎన్నికల సంఘాన్ని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు కాకర్ల.తిరుమలనాయుడు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలనాయుడు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో వాలంటీర్ల జోక్యం ఉండకూడదని ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని ఆరోపించారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి తమ వద్ద ఓటు నమోదు చేసుకోకపోతే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిలిపివేస్తామని వారు బెదిరింపులకు పాల్పడుతున్నారని వెల్లడించారు. బెదిరింపులకు పాల్పడుతున్న వాలంటీర్లపై వ్యక్తిగతంగా తెలుగుయువత ఆధ్వర్యంలో ఫిర్యాదులకు వెనుకాడబోమని కాకర్ల వివరించారు. ఎన్నికల సంఘం నిర్ధేశించిన వివరాలు జతపరచిన ఓటు నమోదు దరఖాస్తులను అధికారుల వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పట్టభద్రుల ఓటు నమోదు కొసం ఫామ్-18 ద్వారా చేసుకున్న దరఖాస్తును కొందరు అధికారులు ఎన్నికల సంఘ ముద్ర లేదనే కారణంతో తిరస్కరించడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశించారని త్వరితగతిన పట్టభద్రుల ఓటు నమోదు పూర్తి చేయాలని వాలంటీర్ల సూచిస్తూ వాట్సాప్ గ్రూప్‌లలో వాలంటీర్ల టీమ్ లీడర్లు సందేశాలు పంపుతున్నారని తిరుమలనాయుడు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని జాబ్ కేలండర్ ద్వారా పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు మరిచిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగులు భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని వైకాపాకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ బలపరచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌కి తొలి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సమావేశంలో నాయకులు వడ్లమూడి.రమేష్, తోటా.సునీల్, నవీన్, దాసరి.వేణుగోపాల్, శ్రీనివాస్, మోపూరు.సాయికిరణ్, మార్కండేయ, మహమ్మద్‌రఫీ, కళ్యాణ్, రాజేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటిని కలిసిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



**వింజమూరు,అక్టోబర్8,ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని వింజమూరు ఆర్యవైశ్యసంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు . వింజమూరులోని శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పాలకమండలి ఎంపికకు సలహాలు, సూచనలకోసం ఎమ్మెల్యేను సంప్రదించారు.ఆర్యవైశ్య సంఘం సభ్యులు కొండా ప్రసాద్, పొన్నూర్ ప్రకా ష్, గంగిశెట్టి హజరత్తయ్య, పెండ్యాల లక్ష్మీనారాయణ, భువనగిరి సురేష్, గంగిశెట్టికామేశ్వరరావ్,తన్నీరు కృష్ణయ్య, కొండా శ్రీనివాసులు, దరిశి సుబ్బారావ్, చవల వెంకటేశ్వర్లు, ఇతర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆందోళనలు-ఉద్రిక్తతల మధ్య చెన్నూరురోడ్డు విస్తరణ



**బుచ్చి అక్టోబర్ 8 ప్రభాతవార్త** ఆందోళనలు,ఉద్రిక్తతల మధ్య బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని చెన్నూరురోడ్డులో ఆక్రమణల తొలగింపుకు నగరపాలక పంచాయితీ అధికారులు శ్రీకారం చుట్టారు.5 జెసిబిలు,పెద్దఎత్తున ట్రాక్టర్లతో వేకోజామునుండే ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం చేపట్టారు.సిఐ కోటేశ్వరరావు ,4గురు ఎస్‌ఐలు,సిఆర్‌పిఎఫ్ బృందం కట్టుదిట్టమైన బందోబస్తు ప్రణాళికలతో ఆక్రమణలు తొలగింపుకు శ్రీకారం చుట్టారు. దీనిని కొంతమంది అడ్డుకున్నారు.ఆక్రమణలు తొలగింపు సహేతుంగా లేదని వారు అడ్డుకున్నారు.దర్శిసత్యనారాయణ,కత్తిమహేష్ ,వెన్నెల ఐస్‌క్రీమ్స్ విజయ్‌కృష్ణా కొలతలు సరిగా



లేవని ఒక్కరోజులో ఆక్రమణలు తొలగించమని చెప్పి తెల్లవారుజామున ఆక్రమణలు తొలగించడం ఏమిటని వారు అడ్డుకున్నారు.వెంటనే పోలీసులు వారిని అరెస్టు చేసి జీపులో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.వ్యాపారస్తులు ఉదయం నుండి దుకాణాలు మూసివేశారు. ఆక్రమణల తొలగింపుకు కొంత సమయం ఇచ్చి వుంటే బాగుండేదని పలువురు వ్యాఖ్యానించారు.చెన్నూరురోడ్డులో పూర్తి స్థాయిలో ట్రాపిక్ ఇతర దారుల గుండా మళ్లించారు.ఏదిఏమైన్పటికి బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో శనివారం ఉదయం నుండి ఆక్రమణల తొలగింపు ఉద్రిక్త వాతావరణంలో జరిగిందిని చెప్పవచ్చు.

## బహుజనులకు రాజ్యాధికారమే బిఎస్పీ లక్షం



**నెల్లూరు అక్టోబర్ 8 ప్రభాతవార్త-హరనాథపురం** బహుజనులకు రాజ్యాధికారం దిశగా అడుగులేయ్యడమే బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ బి.శ్రీరామ్ పేర్కొనారు. శనివారం బిఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ 16వ వర్ధంతిని పురస్కరించుకుని నెలూరులో చైతన్య యాత్ర పేరుతో బైక్‌ర్యాలీ చేపట్టారు. డా.బిఆర్ అంబేధ ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ బహుజనులను పాలకులుగా చెయ్యడమే లక్షమనారు. రానున్న ఎన్నికల్లో సత్తాచాటేందుకు సమాయత్తమవుతున్నామని చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో బూత్‌స్థాయి కమిటిలను నియమించేందుకు ప్రణాళికలు రూపొందిస్తునామన్నారు. ఈర్యాలీలో నాయకులు ఎంబేటి శ్రీనివాసులు, శివయ్య, పెంచలప్రసాద్, జయరావు, వినయ్, మురళి తదితరులు పాల్గొనారు.